ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 46 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 29 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలి

## సీఎం రేవంత్ రెడ్డి

### హైదరాబాద్‌లోని జగ్జీవన్‌రాం భవన్‌లో గురుకుల అవార్డుల ప్రదానోత్సవం

### వివిధ స్థాయిల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డులు ప్రదానం

### కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, డిప్యూటీ సీఎం, స్పీకర్



**హైదరాబాద్, మే 28 (ప్రభాత ఉదయం):** సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని జగ్జీవన్‌రాం భవన్‌లో గురుకుల అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సీఎం, డిప్యూటీ సీఎం, స్పీకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కోఠిలోని మహిళా కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసుకుంటున్నట్లు తెలిపారు. పాలితులుగా ఉన్న ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. చాలామంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు, చదువు మాత్రమేనని, ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువులతోనే సాధ్యమవుతుందని రేవంత్ రెడ్డి అన్నారు.

**మౌలిక వసతులు కూడా బాగుండాలి :** కార్పొరేట్ విద్యా సంస్థలతో పోటీ పడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, ఒక విద్యార్థి చదువు, ఆరోగ్యం బాగుండాలంటే పరిసరాలు, మౌలిక వసతులు కూడా బాగుండాలని సీఎం వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల పిల్లలకు చదువులు వద్దు.. కులవృత్తులు మాత్రమే చేసుకోవాలని గత పాలకులు భావించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు :** దళితులు, బీసీలు.. గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ ఉండాలన్నట్లుగా మాజీ సీఎం వ్యవహరించారని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారని, మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదని మండిపడ్డారు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

"కార్పొరేట్ విద్యా సంస్థలతో పోటీ పడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. ఒక విద్యార్థి చదువు, ఆరోగ్యం బాగుండాలంటే పరిసరాలు, మౌలిక వసతులు కూడా బాగుండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీల పిల్లలకు చదువులు వద్దు.. కులవృత్తులు మాత్రమే చేసుకోవాలని గత పాలకులు భావించారు. దళితులు, బీసీలు గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ ఉండాలన్నట్లుగా మాజీ సీఎం వ్యవహరించారు" – రేవంత్ రెడ్డి, సీఎం

**ఉద్యోగాల భర్తీ జరగకుండా కుట్రలు చేస్తున్నారు :** కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన 15 నెలల్లోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని, ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఉద్యోగాల భర్తీ త్వరగా పూర్తయితే ఉద్యోగం రానివారు మరో పని చూసుకుంటారని అన్నారు. ఉద్యోగాల భర్తీ త్వరగా జరగకుండా కొందరు కుట్రలు చేస్తున్నారని, కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. నోటి కాడికి వచ్చిన ముద్ద లాక్కున్నట్లుగా కేసులు వేస్తున్నారని, ఉద్యోగాలను అడ్డుకుంటున్న వారిని ప్రజలు నడి రోడ్డుపై నిలదీయాలని రేవంత్ రెడ్డి అన్నారు.

**రూ. లక్ష ఇచ్చి ప్రోత్సహం :** ఆరు నెలలు కూడా విరామం లేకుండా వాళ్ల(బీఆర్ఎస్) ఉద్యోగాలు భర్తీ చేసుకుంటున్నారని, విద్యార్థులకు మాత్రం సంవత్సరాల తరబడి ఉద్యోగాలు దక్కకుండా చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన వారికి రూ. లక్ష ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.



# జూన్ 2న రాజీవ్ యువవికాస కార్యక్రమం

### లబ్ధిదారులకు మంజూరు లేఖలు అందించాలి

### జాబితా మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటి సిఎం భట్టి ఆదేశం

**హైదరాబాద్, మే 28 (ప్రభాత ఉదయం):** రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన అన్ని జిల్లాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రులకు లబ్ధిదారుల జాబితాను సమర్పించి వారి అనుమతితో జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. బుధవారం భట్టి విక్రమార్క, రాష్ట్ర బి.సి.సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రగతిని అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఆశలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువతకు 6 వేల 250 కోట్లతో స్వయం ఉపాధి కల్పించనున్నారని భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, లబ్ధిదారులకు నిజమైన లబ్ధి చేకూరే విధంగా యూనిట్ల ఎంపిక ఉండాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. తద్వారా ఎంచుకున్న యూనిట్ల ద్వారా యువతి యువకులకు ఆదాయ వనరుగా, లబ్ధిదారుని కుటుంబం ఆర్థికంగా బలపడే విధంగా రాజీవ్ యువ వికాసం పథకం తోడ్పడాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దశల వారిగా జరిగే లబ్ధిదారుల ఎంపిక పక్రియలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు శిక్షణ, క్షేత్ర స్థాయిలో యూనిట్ల గ్రౌండింగ్ వరకు అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని, బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి తో పాటు– రాష్ట్ర జి.డి.పి. లో వారిని భాగస్వామ్యం చేసే విధంగా యూనిట్ల ఎంపిక జరగాలని సి.ఎస్ సూచించారు. అదేవిధంగా వాతావరణ శాఖ విడుదల చేసిన హెచ్చరికల నేపథ్యంలో సంబంధిత జిల్లాలలో కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్తలపై దృష్టి సారించాలని సి.ఎస్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్సీ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ ఇ.శ్రీధర్, బీసీ సంక్షేమ కమిషనర్ బాల మాయాదేవి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ యాస్మిన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభకు కమల్ హాసన్

### ఎంఎన్ఎం-డీఎంకే అధికారిక ప్రకటన

**న్యూఢిల్లీ, మే 28 (ప్రభాత ఉదయం):** మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు ఎగువసభ స్థానం కేటాయించారు. ఈ విషయాన్ని డీఎంకే-ఎంఎన్ఎం ఖరారు చేశాయి. ఎనిమిది రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడులో ఆరు, అస్సాంలో రెండు సీట్లు వీటిల్లో ఉన్నాయి. తమిళనాడుకు చెందిన అన్బుమణి రామదాస్, ఎం. షణ్ముగమ్, ఎన్. చంద్రశేగరన్, ఎం.మహమ్మద్ అబ్దుల్లా, పి.విల్సన్, వైగో ఎగువసభ పదవీకాలం జులై 25తో ..మిగతా 2లో



# కెసిఆర్‌తో మరోమారు హరీష్ రావు భేటీ

### కాళేశ్వరంపై లోతుగా చర్చించిన నేతలు





**హైదరాబాద్, మే 28 (ప్రభాత ఉదయం):** కాళేశ్వరం కమిషన్ నోటీసులు అందిన నేపథ్యంలో ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మూడున్నర గంటలగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న కమిషన్ ఇచ్చిన నివేదిక, అందించిన నోటీసులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 5న కమిషన్ ముందు ..మిగతా 2లో

### బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి

# కిషన్ రెడ్డి వార్నింగ్



**హైదరాబాద్, మే 28 (ప్రభాత ఉదయం):** తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యనేతలతో సమావేశమై నేతలకు క్లాస్ ఇచ్చారు. కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు ప్రెస్ మీట్లు పెట్టి వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**అనుమతి తప్పనిసరి**

పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా చెప్పారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇక మీదట ప్రెస్ మీట్లు పెట్టాలంటే అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది తనతో పాటు ..మిగతా 2లో

### నాలుగు హైకోర్టుల చీఫ్ జస్టిస్‌ల

# బదిలీకి సిఫార్సు

### తెలంగాణకు జస్టిస్ ఏకే సింగ్!

### రాజస్థాన్, త్రిపుర, ఝూరండ్, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల స్థానచలనానికి ప్రతిపాదనలు



**న్యూఢిల్లీ, మే 28 (ప్రభాత ఉదయం):** దేశంలోని నాలుగు హైకోర్టుల చీఫ్ జస్టిస్ ల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. రాజస్థాన్, త్రిపుర, ఝూరండ్, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు స్థానచలనం కల్పించా లని ఈ మేరుకు కేంద్రానికి ప్రతిపాదనలను పంపింది. భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అధ్యక్షతన మే 26న జరిగిన సమావేశంలో ఈ మేరకు ప్రతిపాదనలు చేశారు. జస్టిస్ మణీంద్ర మోహన్ ..మిగతా 2లో

# సరిహద్దు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్

### అలెర్ట్ ప్రకటించిన అధికారులు



ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

# వర్షాకాల ప్రణాళికకు సిద్ధం కావాలి: మంత్రి పొన్నం ప్రభాకర్






జలమండలి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**నాణ్యమైన నీటి సరఫరాకు చర్యలు.**
**హాట్ స్పాట్ల పై ప్రత్యేక దృష్టి సారించాలి.**
**300 గజాలకుపైగా ఉన్న నివాసాల్లో ఇంకుడుగుంత తప్పనిసరి.**
**బోర్డు ఆర్థిక పరిస్థితిపై ఆరా..**
**అండగా ఉంటామని వెల్లడి**

ఖైరతాబాద్, మే 28 (ప్రభాత ఉదయం) ముందస్తు వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ చర్యలు తీసుకుంటామని హైదరబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఖైరతాబాద్ లోని జలమండలి కార్యాలయంలో వర్షాకాల ప్రణాళిక 90 రోజుల కార్యచరణ, పురోగతిలో ఉన్న పలుప్రాజెక్టు పనులపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ ఉన్నత అధికారులతో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో డైరెక్టర్లు మొదలుకుని క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తాగునీటి సరఫరా మరియు మురుగునీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన శుద్ధిచేసిన నీటిని సరఫరా చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేయాలని కోరారు. అలాగే సీవరేజ్ రహదారులపై సీవరేజ్ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమయంలో కలుషిత నీరు సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున తగిన మోతాదులో క్లోరిన్ ఉండేలాగా చూసుకోవాలని సూచించారు.ఇప్పటికే జలమండలి, జీహెచ్ఎంసీ 146 వాటర్ లాగింగ్ పాయింట్లను గుర్తించిందని, వాటిని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. జలమండలి అధికారులు, సిబ్బంది 90 రోజుల కార్యాచరణ విజయవంతం చేసి, సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫిర్యాదులను 30 శాతం తగ్గించడంపై ఎండీతో సహా అందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ 90 రోజుల ప్రణాళికలో చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణం పురోగతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.గత ఏడాది వేసవిలో 40 వేల వినియోగదారులు అధికంగా ట్యాంకర్లు బుక్ చేసినట్టు తెలిపారు. ఆ ప్రాంతంలో సర్వే చేస్తే వారి ప్రాంగణంలో ఇంకుడు గుంతలు లేనట్లు గుర్తించామన్నారు. వారందరికీ ఇంకుడు గుంటలు ఉంటే భూగర్భ జలాలు పెరిగి ఈ దుస్థితి రాకపోయేదని అన్నారు. 16 వేల మందికి ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా నోటీసులు జారీచేసి చేసినట్టు మంత్రి తెలిపారు. ఓఆర్ఆర్ పరిధిలోని 300 గజాల పైన ఉన్న ప్రతీ ప్రాంగణంలో ఇంకుడు గుంతలు నిర్మించడానికి ప్రతిఒక్కరూ నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. లేనిపక్షంలో దానిపై ప్రత్యేక కార్యాచరణ ప్రకటిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.జలమండలి ఆర్థిక పరిస్థితిపై ఆరాతీసిన మంత్రి రెవెన్యూ పెంచుకోవడానికి, నీటి వృధాను అరికట్టడానికి, లీకేజీలను అరికట్టడానికి, ప్రజలలో నీటి వృధా తగ్గించేలా అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అక్రమ నల్లా కనెక్షన్లపై కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన, వివిధ శాఖలనుంచి జలమండలికి రావాల్సిన బకాయిలపై ముఖ్య మంత్రితో మాట్లాడుతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రభుత్వం బోర్డు తన కాళ్లమీద తాను నిలబడేలాగా అన్నీ రకాలుగా చేయుతనిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం అందించే స్కీమ్లను వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతోందని.. దానికనుగుణంగా తాగునీరు, మురుగునీటి శుద్ధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి అన్నారు. అందులో భాగంగా 7వేల కోట్లతో గోదావరి ఫేస్ 2,3 ప్రాజెక్టును పనులను చేపట్టిందని, మురుగునీటి శుద్ధికై 39 ఎస్టీపీలను నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని మంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రానున్న 30 ఏళ్ల వరకు నీటి అవసరాలకు భరోసా ఉంటుందని వివరించారు. ప్రజలకు నీటి సరఫరా, మురుగునీటి సమస్యలపై జలమండలి కస్టమర్కేర్ 155313 కి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.అంతకుముందు జలమండలి ఎండీ అశోక్రెడ్డి, జలమండలిలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులు, పురోగతిలో ఉన్న ప్రాజెక్టులు, బోర్డులోని వివిధ విభాగాలు.. పనితీరు, హైదరాబాద్ నగరానికి సరఫరా చేస్తున్న వివిధ ప్రాజెక్టులు, ఎస్టీపీలు, రెవెన్యూ ఆదాయ వ్యయాలతోపాటు భవిష్యత్తు ప్రణాళికను ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.అలాగే 90 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి గౌవరనీయులైన శ్రీ. రేవంత్ రెడ్డి గారు 2024 అక్టోబర్ 2న (గాంధీ జయంతి) ప్రారంభించామని, నగరంలో దీర్ఘకాలికంగా ఉన్న మురుగునీటి సమస్యలతో పాటు రోజువారీగా వచ్చే ఫిర్యాదులను సైతం తగ్గించడం, భూగర్భ జలాల పెరుగుదలకు ఇంకుడు గుంతలు నిర్మించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. ఒక్క రూపాయి అదనంగా ఖర్చు పెట్టకుండా, ఉన్న వనరులనే ఉపయోగించుకుంటూ చేస్తున్న ఈ కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తోందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయడానికి బోర్డు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తోందని చెప్పారు. జీఐఎస్ ఆధారిత మొబైల్ యాప్తో పాటు ప్రత్యేకడాష్బోర్డ్ ఏర్పాటు చేసి ప్రధాన కార్యలయం నుంచే ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షిస్తున్నారు. మొత్తం 3600కిలో మీటర్ల మురుగునీటి పైపులైన్, 3 లక్షల మ్యాన్ హెూల్లలో వ్యర్థాల తొలగించి శు భ్రపర్చడమేలక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. అయితే ఇప్పటివరకు 24650ప్రాంతాల్లో మొత్తం 3,261.84కి.మీ మురుగునీటి పైపులైన్లు, 2.54 లక్షల మ్యాన్హోళ్లలో డీ-సిల్టింగ్ చేసినట్టు వివరించారు. దీనివల్ల నగరంలో 30 శాతం సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫిర్యాదులు తగ్గినట్టు ఈ సందర్భంగా ఎండీ వివరించారు.అలాగే ఈ 90 రోజుల ప్రత్యేక ప్రణాళికలో ఇంకుడు గుంతలను సైతం నిర్మించాలని జలమండలి సంకల్పించిందని అన్నారు. ఎండిపోయిన 58 బోర్వెల్ల చుట్టు 41 ఇంకుడు గుంతలను జలమండలి నిర్మించింది. వీటిని బోర్డు నిధులతో నిర్మించారని చెప్పారు. ఇవే కాకుండా.. 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ప్రాంగణం కలిగి ఇంకుడు గుంతలు లేని వినియోగదారులు వాటిని నిర్మించుకునేలా లక్ష్యం పెట్టుకున్నామని అన్నారు. అలాగే ఇంకుడు గుంతలు లేని వినియోగదారులకు.. వాటిని నిర్మించుకోవాలని నోటీసులు జారీ చేస్తున్నట్లు, ఇంకుడు గుంతలు నిర్మించుకునేందుకు కావాల్సిన సహాయ సహకారాలను ఎన్జీవోలు ఇస్తున్నట్లు అన్నారు. జలమండలి ఇచ్చిన ప్రోత్సాహం, చేసిన మార్గదర్శకత్వంలో.. ఇప్పటిదాకా 102 మంది వినియోగదారులు తమ ప్రాంగణాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకున్నట్లు వివరించారు. ఇవేకాకుండా వేసవి కార్యచరణ, వర్షాకాల కార్యచరణ ప్రణాళిక, కొత్త ప్రాజెక్టులు, పురోగతిలో ఉన్న ప్రాజెక్టులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన ప్రాజెక్టులపై జలమండలి ఎండీ మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డైరెక్టర్(ఆపరేషన్) అమరేందర్ రెడ్డి, కోర్సిటీ సీజీఎంలు, జీఎంలు, డీజీఎంలు, మేనేజర్లు, ట్రాన్స్మిషన్ అధికారులు పాల్గొన్నారు.

## సరిహద్దు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్

**న్యూఢిల్లీ, మే 28 (ప్రభాత ఉదయం):** నాలుగు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్- పలు సూచనలు ఇవ్వనున్న అధికారులు పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొనగా, దాయాది దేశంతో సరిహద్దు పంచుకున్న రాష్ట్రాలు గుజరాత్, పంజాబ్, రాజస్థాన్, జమ్ముకశ్మీర్లో మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు అధికారులు. గురువారం సాయంత్రం మాక్ డ్రిల్స్ జరగనుండగా, ఇప్పటికే అలర్ట్ ప్రకటించారు. సంక్షోభ సమయంలో పౌరులు ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై మాక్ డ్రిల్స్లో అవగాహన కల్పించనున్నారు. దాడి జరిగినప్పుడు విద్యార్థులు, యువకులు స్వీయరక్షణతో పాటు ఎలా ప్రతిస్పందించాలో కూడా అవగాహన కల్పించనున్నారు అధికారులు. గగనతల దాడులపై హెచ్చరించడం, అప్పటికప్పుడు బ్లాకౌట్ చేసే తీరును వివరించడం, ముఖ్యమైన వ్యవస్థల్ని శత్రువు కంటపడనీయకుండా చేయడం వంటివి మాక్ డ్రిల్ ఉంటాయి. సైరన్ మోగగానే పలు ప్రాంతాల్లో ప్రజలు రక్షణ కోసం సురక్షిత ప్రాంతాలకు వెళ్తారు.

## కెసిఆర్తో మరోమారు హరీష్ రావు భేటీ

మొదటి పేజీ తరువాయి...

విచారణకు హాజరు కానున్నట్లు ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేసీఆర్, ముందు జాగ్రత్తగా కమిషన్ వద్ద ఉత్పన్నమయ్యే ప్రశ్నలు, వాటికి ఇవ్వాల్సిన సమాధానాలపై హరీష్రావుతో సమాలోచనలు జరిపినట్లు- సమాచారం.విజిలెన్స్ నివేదికలో పేర్కొన్న అంశాలు, ఎక్కడా లోపాలు జరిగాయన్న విషయాలపై పూర్తిగా ఆరా తీసినట్లు-, ఇది కాకుండా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఏం సూచించింది? బ్యారేజీ కుంగడపై సాంకేతిక కారణాలు ఏమిటన్న దానిపై పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కమిషన్ ఎదుట హాజరైన కొంతమంది రిటైర్డ్ ఇంజనీర్లతో కేసీఆర్ ఫోన్ ద్వారా మాట్లాడినట్లు-, కమిషన్ అడిగిన ప్రశ్నలు ఏమిటి? ఇంజనీర్లు ఇచ్చిన సమాధానాలు ఎలా ఉన్నాయన్న విషయాలపై కూడా ఆయన చర్చించినట్లు సమాచారం. మొత్తంగా సమాధానాలు సిద్ధం చేసుకుని కమిషన్ ముందుకు హాజరయ్యేలా కెసిఆర్ సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

## రైతులకు మెరుగైన విత్తనాలు అందించాలి: కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, మే28 (ప్రభాత ఉ దయం)రైతులకు మెరుగైన విత్తనాలు అందించేందుకు అధికారులు, సీడ్ ఆర్గనైజర్లు,సీడ్ కంపెనీలు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం ఐడీఓసీ సమావేశ హాల్లో పత్తి విత్తన ఉత్పత్తిపై వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ కంపెనీలు,సీడ్ ఆర్గనైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...ఈ సంవత్సరం వర్షాలు అనుకూలంగా ఉన్నాయి కాబట్టి పంట నష్టం లేకుండా, రైతులకు మంచి ఆదాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో పత్తి విత్తనాలే ప్రధాన ఆదాయ మార్గం కావడంతో,సుమారు 30,000 ఎకరాల్లో సాగు కొనసాగుతూ 35,000 నుండి 40,000 మంది రైతులు విత్తన ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు. అధికారులు,సీడ్ ఆర్గనైజర్లు,సీడ్ కంపెనీలు పరస్పరం సమన్వయంతో పనిచేసి, రైతులకు మంచి దిగుబడి కలగడానికీ,అందరికి లాభం చేకూరడానికీ కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ ఏడాది విత్తన ఉత్పత్తి సంబంధించి కంపెనీలు తమ కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని సూచించారు.గత సంవత్సరానికి చెందిన




సీడ్ ఆర్గనైజర్లకు సూచనలు చేస్తున్న కలెక్టర్ సంతోష్ ..



సమావేశంలో పాల్గొన్న సీడ్ ఆర్గనైజర్లు

మొత్తం విత్తన ఉత్పత్తి వివరాలతో పాటు,ఎంతమంది రైతుల విత్తనాలు %+ూ% పరీక్షలో ఉ త్తీర్ణమయ్యిందో,ఎంత పరిమాణం విఫలమైందో వివరించిన జాబితాను సమర్పించాలని స్పష్టంగా ఆదేశించారు.సీడ్ ఉత్పత్తి చేస్తున్న రైతులకు సీడ్ కంపెనీలు సాంకేతిక సహాయం అందించాలన్నారు. ఎండ, భారీ వర్షాలు,తెగుళ్లు, వ్యాధులు వంటి కష్టకాల పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలో కంపెనీలు క్రమం తప్పకుండా రైతులకు నిపుణుల సహకారంతో శిక్షణ ఇవ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పత్తి విత్తనాల సాగులో బాల కార్మికులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబడదని,అలాంటి ఘటనలు ఎదురైతే కఠిన చర్యలు తీసుకోవడం జరగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జగ్గు నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,ఏ డి ఎ సంగీతలక్ష్మి, టెక్నికల్ ఏడీఏ రమేష్,మండల వ్యవసాయ శాఖ అధికారులు,సీడ్ కంపెనీల ప్రతినిధులు,సీడ్ ఆర్గనైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభకు కమల్ హాసన్

మొదటి పేజీ తరువాయి...

ముగిసింది. ప్రస్తుతం ఆ రాష్ట్ర అసెంబ్లీలో డీఎంకేకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దాంతో నాలుగు స్థానాలనూ ఆ పార్టీనే దక్కించుకుంటుందని తెలుస్తోంది.

ఇదిలా ఉంటే.. విపక్ష ఇండియా కూటమిలో ఎంఎన్ఎం భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎంఎన్ఎం ప్రచారం చేసింది. 2025 ఎగువసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఆయన 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించారు. అవినీతి, వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు, గ్రామాల సాధికారత కోసం దీనిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

### అన్నాడీఎంకే బలం అంతంతే.. భాజపా మద్దతు కీలకం

అన్నాడీఎంకేకు ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల బలంతో ఒక్క రాజ్యసభ ఎంపీ గెలుస్తుంది. ఒకవేళ మరో అభ్యర్థిని కూడా గెలిపించుకోవాలని భావిస్తే అది భాజపా, పీఎంకే ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాల్సి ఉంటుంది. భాజపా ప్రస్తుతం అన్నాడీఎంకే పక్షానే ఉంది. తప్పకుండా ఇరుపార్టీలు సహకరించుకునే అవకాశం ఉంది.



కొత్తకోట పట్టణ కేంద్రంలో సురవరం ప్రతాపరెడ్డి చిత్రపటానికి పుష్పాంజలు ఘటిస్తున్న రెడ్డి సంఘం ప్రతినిధులు

## సామాజిక చైతన్యానికి నిలువెత్తు స్ఫూర్తి సురవరం ప్రతాప రెడ్డి

**ఘనంగా సురవరం ప్రతాప రెడ్డి జయంతి**

కొత్తకోట, మే 28 సామాజిక చైతన్యానికి నిలువెత్తు స్ఫూర్తి సురవరం ప్రతాప రెడ్డి అని రెడ్డి సంఘం ప్రతినిధులు కొనియాడారు. బుధవారం కొత్తకోట మండలం కేంద్రంలో బుధవారం పట్టణ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ వైతాలకుడు అయిన సురవరం ప్రతాప రెడ్డి జయంతిని సంఘం అధ్యక్షుడు ఎన్ శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. జయంతి సందర్భంగా కిసాన్ సెల్ అధ్యక్షుడు సంఘం గౌరవ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, సి డి సి మాజీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు డబ్ల్యూ శ్రీనివాస్ రెడ్డి లు సూరవర ప్రతాపరెడ్డి గురించి మాట్లాడుతూ... తెలంగాణ వైతాళికులు, గోల్కొండ పత్రిక సంపాదకులు, లిపాలమూరు ముద్దుబిడ్డ, వనపర్తి తొలి శాసనసభ్యులు, కవి,రచయిత, బహుముఖ ప్రజ్ఞాశాలి, సామాజిక చైతన్యానికి నిలువెత్తు స్ఫూర్తి,సాంఘిక, సంస్కృతి రథసారథి, తెలంగాణ జాతి సాహితీ కీర్తిని దశదిశలా వ్యాపింపజేసిన వరం అయిన సురవరం ప్రతాప్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపయ గారి కృష్ణారెడ్డి, మొద్దు బాబురెడ్డి,ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, ఎస్ వెంకట్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, వల్లూరు మురళీధర్ రెడ్డి, సి బాబు రెడ్డి, తిరుపతి రెడ్డి, ప్రతాప్ రెడ్డి,వి సుధాకర్ రెడ్డి, పి మోహన్ రెడ్డి,కే రామ్మోహన్ రెడ్డి, డబ్ల్యూ కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, పి రవీందర్ రెడ్డి, హరీష్ రెడ్డి, జి బాల్ రెడ్డి, రెడ్డి జగన్ రెడ్డి, శాంతి రెడ్డి, పి నవీన్ రెడ్డి,ఎం బాలకృష్ణారెడ్డి, డీలర్ శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, పి రాఘవేందర్ రెడ్డి, డబ్ల్యూ పాండు రెడ్డి, జి రామచంద్ర రెడ్డి,డాన్ శీను, జె ఎం మిషేక్, చెవ్వ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

**బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి**

## కిషన్ రెడ్డి వార్నింగ్

మొదటి పేజీ తరువాయి...

అందరికీ వర్తిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ నేతలు హూందాగా ప్రవర్తించాలని సూచించారు.

### పోరాటం చేయాలి

బీజేపీ అంటే బాధ్యతగల పార్టీ అని సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ అని కీలక వ్యాఖ్యాలు చేశారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ ఆఫీస్ను ఆశ్రయిస్తున్నారని.. అలాంటి వారికి న్యాయం చేసేలా నేతలు పోరాటం చేయాలని సూచించారు. అలా కాకుండా, ఇష్టం వచ్చినట్లు ప్రెస్మీట్లు పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగుతే చర్యలు తప్పవని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

## నాలుగు హైకోర్టుల చీఫ్ జస్టిస్ల బదిలీకి సిఫార్సు

మొదటి పేజీ తరువాయి...

శ్రీవాస్తవను రాజస్థాన్ నుంచి మద్రాస్ హైకోర్టుకు, జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ను త్రిపుర నుంచి తెలంగాణకు హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావు ఝార్ండ్ నుంచి త్రిపుర హై కోర్టుకు, జస్టిస్ కేఆర్ శ్రీరామ్ మద్రాస్ నుంచి రాజస్థాన్ హైకోర్టుకు, తెలంగాణ సీజే తడకమల్ల వినోద్ కుమార్ను మద్రాస్ సీజేగా బదిలీ చేయాలని కొలిజియం ప్రతిపాదనలు చేసింది.

జస్టిస్ టి.వినోద్ కుమార్ నవంబర్ 17, 1964లో జన్మించారు. తన ప్రాథమిక విద్యను నల్గొండ జిల్లాలో సూర్యాపేటలో పూర్తి చేశారు. తర్వాత ఉన్నత విద్య కోసం హైదరాబాద్కు వెళ్లారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్బీ పూర్తి చేశారు. 1988లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 2015లో ఇన్కమ్ ట్యాక్స్ సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్, 2016లో వాణిజ్య పన్నుకు స్టాండింగ్ కౌన్సిల్లో పనిచేశారు. ఆ తర్వాత తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా ఆగష్టు 26, 2019న ప్రమాణ స్వీకారం చేశారు.

అలాగే, తెలంగాణకు సీజేగా బదిలీకి సిఫార్సు చేసిన అపరేష్ కుమార్ సింగ్ ఢిల్లీ యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్బీ పట్టా పొందారు. ఆ తర్వాత 10ఏళ్ల పాటు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. ఆ తర్వాత వివిధ హోదాల్లో పనిచేసిన సింగ్ 2023 ఏప్రిల్లో త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నతి పొందారు.

సుప్రీంకోర్టు కొలిజియం పంపిన సిఫార్సులను కేంద్రం ఆమోదించాల్సి ఉ ంటుంది. అనంతరం ఈ బదిలీలకు గ్రీన్ సిగ్నల్ లభిస్తుంది.

# నిర్ణీత సమయాలలో మాత్రమే వ్యవసాయ విశ్వవిద్యాలయం గేట్లు తెరిచి ఉంటాయి

బుద్వేల్ మే 28(ప్రభాత ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రోడ్ల ద్వారా ఇక మీదట బయట వ్యక్తులు ప్రయాణించడం కష్టమే. ఎందుకంటే వర్శిటీ ఉన్నతాధికారులు వర్శిటీ గూండా రాకపోకలు సాగించే రెండు ప్రధాన గేట్లను నిర్ణీత సమయాలలో మాత్రమే తెరిచేలా నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత ఎవరైనా సరే ఆ గేట్ల ద్వారా లోపలికి ప్రవేశించడానికి వీలు లేకుండ చర్యలు తీసుకుంటున్నారు. ఇదే విషయాన్ని వర్శిటీ లో పనిచేసే ప్రతి ఉద్యోగికి ఈ మెయిల్ ద్వారా సమచారం కూడా అందజేశారు. వర్శిటీ ఉన్నతాధికారుల క్వార్టర్స్ సమీపంలో ఉన్న గేటు ను ఉదయం 8.30 నుంచి 10:30 వరకు, మద్యాహ్నం 3:30 నుంచి 5:30 వరకు మాత్రమే గేట్లు తెరిచి ఉంచుతారు. ఆ తర్వాత సమయాలలో మూసివేస్తున్నారు. మిగతా సమయంలో ఆ రహదారిలో ఎవరు వచ్చినా, అటు ప్రేమావతిపేట్ నుంచి కాని, ఇటు వెటర్నరీ విశ్వవిద్యాలయం నుంచి కాని రావాల్సిందే. బెంగుళూరు జాతీయ రహదారి సమీపంలో ఉన్న వర్శిటీ ప్రధాన రహదారిని కూడా అధికారులు మూసి వేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఆ రహదారిలో రాకపోకలు సాగిస్తున్న నార్మ్, మేనేజ్ లాంటి సంస్థల సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నారు. ఉదయం 8:30 నుంచి 10.30 వరకు , మద్యాహ్నం 3:30 నుంచి 5:30 వరకు మాత్రమే గేట్లు తెరిచి ఉంటాయని, ఆ తర్వాత ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని అక్కడ విధులు నిర్వహించే సెక్యూరిటీ సిబ్బంది సూచిస్తున్నారు.



వర్సిటీ ఉన్నతాధికారుల క్వార్టర్స్ సమీపంలో మూసివేసిన వ్యవసాయ విశ్వవిద్యాలయం గేటు.




గేటు తెరిచే సమయాలు

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రశాంతంగా టాసా ఎన్నికలు

బుద్వేల్, మే 28 (ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ (టాసా) గుర్తింపు సంఘం కోసం బుధవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతగా ముగిశాయి. 440 మంది శాస్త్రవేత్తలు, అద్యాపకులు ఉన్న వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మొదటి సారిగా టాసా కు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల పోలింగ్ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఉన్న తొమ్మిది కేంద్రాలు రాజేంద్రనగర్, వరంగల్, జగిత్యాల్, అశ్వారావుపేట్, రుద్రూర్, సిరిసిల్ల, కం పాసాగర్, పాలెం, ఆదిలాబాద్ లలో ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం నాలుగు గంటల వరకు జరిగాయి. ఎన్నికల నిర్వహణ అధికారిగా వర్శిటీ శాస్త్రవేత్త డాక్టర్ సమీర్ కుమార్ వ్యవహరించారు. ఈ ఎన్నికలలో డాక్టర్ రాజేశ్వర్ నాయక్, డాక్టర్ రజనీకాంత్, డాక్టర్ పవన్ చం ద్రారెడ్డి ల ప్యానెల్ లు పోటీ పడ్డాయి. ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 440 ఓట్లకు గాను 417 ఓట్లు పోలయినట్లు సమాచారం. రాజేంద్రనగర్ లో 189 ఓట్లు పోలవ్వగా, వరంగల్ లో 46, జగిత్యాల్ లో 44. అశ్వారావుపేట్ లో 26, రుద్రూర్ లో 26, సిరిసిల్ల లో 24, కంపాసాగర్ లో 10, పాలెం లో 35, ఆదిలాబాద్ లో 17 ఓట చొప్పున పోలయినట్లు తెలిసింది.

**ఈ నెల 30న ఎన్నికల ఫలితాలు :**

ఈ నెల 30న రాజేంద్రనగర్ లో ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉంటుందని అధికారులు తెలిపారు. అదే రోజు ఎవరు గెలిచారు అనే వివరాలను వెల్లడిస్తారు. అందుకోసం ఏర్పాట్లు చేస్తున్నారు. గెలిచిన వారిపై అనేక భాద్యతలను శాస్త్రవేత్తలు, అధ్యాపకులు పెట్టారు. అన్ని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న అద్యాపకుల పదవీ విరమణ వయస్సు ను ప్రభుత్వం 65 సం వత్సరాలకు పెంచగా, వ్యవసాయ, వెటర్నరీ, ఉద్యాన విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న అద్యాపకులకు మాత్రం పెంచలేదు. ఈ అంశంపై గెలిచిన వారు ప్రభుత్వంతో పోరాడాల్సిన అవసరం ఉంటుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అద్యాపకులకు వేతన బకాయిలు రావాల్సి ఉంది వాటిపై కూడా గెలిచిన వారు పనిచేయాల్సి ఉంటుంది. ఇలా అనేక సమస్యలపై గెలిచిన అభ్యర్థులు పనిచేయాల్సి ఉంటుందని పలువురు గుర్తు చేసుకుంటున్నారు.



ఓటు హక్కు వినియోగించు కున్న తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్న డాక్టర్ రాజేశ్వర్ నాయక్, డాక్టర్ రజనీకాంత్, డాక్టర్ పవన్ చంద్రారెడ్డి లు



ఓటు వేసిన సల్లా సౌజన్య



నూతన తాసిల్దార్ మదన్ మోహన్ గౌడ్ కు పూల మొక్కను అందజేస్తున్న అధికారులు

# గట్టు మండల తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన మదన్మోహన్ గౌడ్

గద్వాల జిల్లా ప్రతినిధి, మే28 (ప్రభాత ఉదయం)గట్టు మండల నూతన తహసిల్దార్ గా మదన్ మెహన్ గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సాదారణ బదిలీలో భాగంగా గతంలో గట్టు తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న సలీముద్దీన్ నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో వడ్డేపల్లి తహసీల్దార్ మదన్ మోహన్ గౌడ్ గట్టుకు బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ కు డిటి విజయ్, అర్ఐలు నాగిరెడ్డి, రాజు ,అపరేటర్స్ ,సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల వాసులకు మెరుగైన సేవలను అందేలా తన వంతు సహకారం అందిస్తామని ఆయన చెప్పారు.



గద్వాల పట్టణ కేంద్రంలో భారీ వర్షానికి జలమయంగా మారిన రోడ్లు

# జిల్లా కేంద్రంలో భారీ వర్షం...

## నదులను తలపిస్తున్న రోడ్లు

గద్వాల జిల్లా ప్రతినిధి, మే28 (ప్రభాత ఉదయం) గద్వాల జిల్లా కేంద్రంలో బుధవారం సాయంత్రం ఒక్కసారిగా పడిన భారీ వానతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. సాయంత్రం 6 గంటలకు మొదలైన సుమారు ఓ గంట పాటు భారీ వర్షం కురిసింది. ఆ తర్వాత వర్షం ఏకదాటిగా వర్షం కురుస్తుండటంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. గంటపాటు దంచి కొట్టిన భారీ వర్షానికి రహదారులన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోని రోడ్లన్నీ నదులను తలపించాయి. లోతట్టు ప్రాంతాలలో ఇళ్లలోకి వర్షపు నీరు వచ్చి చేరింది. రాఘవేంద్ర కాలనీ, నల్లకుంట, కుంటవీధి, అనేక కాలనీలు వర్షపు నీటితో డ్రైనేజీలు పొంగి పొర్లయాయి. దీంతో వర్షలు నీటితో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. పలు కాలనీలో.. ఇండ్లలోకి నీరు వచ్చి చేరుతోంది. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి వద్ద వరద నీరు నిలిచిపోవడంతో రోగులు, జనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ యంత్రాంగం సూచించింది.

# వరి ధాన్యం లోడ్‌తో కలెక్టరేట్‌కు బయలు దేరిన రైతు



గద్వాల జిల్లా ప్రతినిధి, మే28 (ప్రభాత ఉదయం)ప్రభుత్వం ప్రాథమిక సహకారం కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన వరిధాన్యాన్ని మిల్లర్లు అన్‌లోడ్ చేసుకోలేదంటూ ఓ రైతు వరి ధాన్యంతో జిల్లా కలెక్టరేట్ కు వచ్చి నిరసన చేపట్టిన ఘటన బుధవారం జిల్లాలో చోటు చేసుకుంది. వివరాలోకి వెళ్లితే... గట్టు మండలం తప్పెట్ల మొర్సు గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే రైతు తన పొలంలో పండించిన వరి ధాన్యాన్ని గట్టు మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రంలో విక్రయించాడు. రైతు వడ్లను గట్టు లోని ఓ రైస్ మిల్లుకు కేటాయించగా, రైస్ మిల్లు నిర్వాహకులు వరి ధాన్యం అన్ లోడ్ చేసుకోలేదు. దీంతో రైతు న్యాయం చేయాలంటూ వరి ధాన్యం లోడ్ ను ట్రాక్టర్ పై వేసుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బయలుదేరాడు. రైతు బాధను విన్న జిల్లా కలెక్టర్ రైస్ మిల్లర్ తో మాట్లాడి వరిధాన్యం తీసుకోవాలని సూచించడంతో రైతు వరిధాన్యాన్ని మిల్లులోఅన్ లోడ్ చేశాడు. రైతు పండించిన వరిధాన్యం నూకలవడంతో మిల్లర్లు అన్ లోడ్ చేసుకోవడానికి నిరాకరించినట్లు తెలుస్తోంది.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి: వరంగల్ కలెక్టర్

వరంగల్ మే 28, ( ప్రభాత ఉదయం బ్యూరో) వరంగల్ జిల్లాలోని ఖానాపూర్ , పర్వతగిరి మండలాల్లో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండలంలోని ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు .భారీ వర్షాలు కురుస్తున్నందున రైతులు ధాన్యాన్ని జాగ్రత్తగా నిలువ చేసుకోవాలని సూచించారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు .అలాగే ఖానాపూర్ మండలంలో కల్లాల్లో రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసి నెల రోజులు కావస్తున్న కొనుగోలు చేయడం లేదని దీంతో వర్షానికి తడిసి ముద్ద అవుతున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు .దీంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు .ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకుంటూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన మిల్లులకు తరలించాలని సూచించారు.



ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి సుశీందర్ రావు

# విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండేటట్లు చూడాలి

బుద్వేల్, మే 28(ప్రభాత ఉదయం): విద్యార్థులు డ్రగ్స్ మహామ్మారికి లోను కాకుండ వారిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉపాధ్యాయులపై ఉందని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి సుశీందర్ రావు అన్నారు. డ్రగ్స్ రహిత సమాజం అనే అంశంపై రాజేంద్రనగర్ మండల విధ్యాధికారి శంకర్ రాథోడ్ ఆధ్వర్యంలో ఉప్పర్ పల్లి లో ఐదు రోజుల పాటు జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ రహిత సమాజం కోసం పనిచేస్తుందన్నారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండేటట్లు చూడాలన్నారు. ఎవరి ప్రలోభాలకు గురికాకుండ వారిలో డ్రగ్స్ తీసుకుంటే కలిగే అనర్థాల గురించి వివరించి చైతన్యం చేయాలన్నారు. స్నేహితులు, తెలిసిన వారు ఎవరైన డ్రగ్స్ కు అలవాటు పడినా స్థానిక ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. బంగారు భవిష్యత్తు కోసం మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి పై ఉపాధ్యాయులు నిఘా పెట్టాలన్నారు. విద్యార్థుల ప్రవర్తన పట్ల ఎప్పటికప్పుడు దృష్టి నిలిపి ప్రతి ఒక్క విద్యార్థి సన్మార్గంలో నడిచే విదంగా చూడాలన్నారు. చదువు ద్వారా కలిగే లాభాల గురించి నిరంతరం వారికి తెలియజేయాలన్నారు. అందుకోసం పాఠశాల స్థాయిలో కమిటీ లు వేయాలన్నారు.

# విద్యుత్ ప్రమాదాల నియంత్రణకు ఎర్తింగ్ తప్పని సరి: సీఈఐజీ ఇంచార్జ్ కాంతారావు



హైదరాబాద్, మే 28(ప్రభాత ఉదయం) విద్యుత్ ప్రమాదాల నియంత్రణ కోసం ప్రతి ఇంట్లోనూ ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలని తెలంగాణ లైసెన్సింగ్ బోర్డు కార్యదర్శి, హైదరాబాద్ ఎలక్ట్రికల్ ఇన్స్‌పెక్టర్ టి.కాంతారావు సూచించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌ల కారణంగా తరచూ ప్రమాదాలు వెలుగు చూస్తుండటం, కరెంట్ షాక్‌కు గురై మృత్యువాతపడుతుండటం తెలిసిందే. ఈ నేపథ్యంలో నగరవాసులకు కరెంట్ వినియోగంపై విస్తృత అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ ఎలక్ట్రికల్ ఇన్స్‌పెక్టర్ టి.కాంతారావు విద్యుత్ వినియోగదారులకు పలు కీలక సూచనలు చేశారు.గృహ, వాణిజ్య, పారిశ్రామిక సముదాల్లో విధిగా రెండు ఎర్త్‌పిట్‌లు ఏర్పాటు చేసుకోవాలి. ఐఎస్ 3043 ప్రకారం కనీసం ఒక ఎర్త్ పిట్ అయినా ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్‌కు 30 మిల్లీ యామ్స్ ఆర్సీసీబీ/ఈఎల్‌సీబీలను ఏర్పాటు చేసుకోవాలి. త ద్వారా సర్క్యూట్‌లో ఏదైనా కరెంట్ లీకేజీ ఏర్పడినప్పుడు ఆర్‌సీసీబీ/ ఈఎల్‌సీబీలు ఆటోమెటిగ్‌గా ట్రిప్ అవుతోంది.అధిక వేడి, విద్యుత్ హెచ్చుతగ్గులను నియంత్రించేందుకు సరైన కేబుల్ పరిమాణాలను ఎంచుకోవాలి. లైట్ పాయింట్ కోసం 1.5 ఎంఎం, అదే పవర్ పాయింట్లకు, సాకెట్‌కు 2.5 స్కైర్ ఎంఎం, ఏసీ కోసం 4 స్క్వైర్ ఎంఎం వైర్లను ఎంపిక చేసుకోవాలి. లోడ్‌ను బట్టి వైరు పరిణామాలను ఫాల్ట్ కరెంట్ ఓల్టేజ్ డ్రాప్‌ను ఎంచుకోవాలి. ప్రతి భవనం ఐఈసీ 62305 ప్రకారం లైటింగ్ కండక్లర్‌ను ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేక ఎర్త్‌ఫిట్ ఉండేలా చూసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాకు ముందే విద్యుత్ కాంట్రాక్టర్ సంతకం చేసిన స్వీయ ధృవీకరణ పత్రాన్ని పొంది, విద్యుత్ సంస్థకు సమర్పించాలి. ప్రభుత్వం సర్టిఫై చేసిన ఎలక్ట్రిక్ కాంట్రాక్టర్లతోనే పనులు చేయించాలన్నారు.




ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఆర్ సి అగర్వాల్


# దేశంలో సహజ సిద్ధమైన వ్యవసాయ విద్య అవసరం

బుద్వేల్, మే 28(ప్రభాత ఉదయం) : నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ ప్రకారం దేశంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో వ్యవసాయ విద్యా విధానం ఎలా ఉండాలి అనే అంశంపై రెం డు రోజుల పాటు రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్ మెంట్ (నార్మ్) లో జరిగిన మేదోమధన సదస్సు బుధవారం ముగిసింది. ముగింపు సమావేశంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ( వ్యవసాయ విధ్య), నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ సీ అగర్వాల్ మాట్లాడుతూ, రెండు రోజుల పాటు వ్యవసాయ విద్యా విధానం ఎలా ఉండాలి అనే అంశంపై జరిగిన సదస్సులో 45 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న డీన్లు, డైరెక్టర్లు, రిజిసా ర్లు, ఐసీఏఆర్ సంస్థల ప్రతనిధులు పాల్గొన్నారన్నారు. వ్యవసాయ విద్య లో అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగామ్లు. డిప్లోమా కోర్సులు ఏవి చేపట్టాలో ఈ విదంగా చర్చించడం జరిగిం దన్నారు. సహజ పద్దతిలో విద్యా విధానం ఉండాలని, ఎక్కువ మటుకు ప్రాక్టికల్ విద్య ఉం డాల్సిన అవసరం ఉందని నిర్ణయం తీసుకున్నారన్నారు. 6వ డీన్స్ కమిటీ సిఫార్సుల ప్రకారం వ్యవసాయ విద్యను అమలు చేసేలా చర్యలు తీసుకోవడానికి ప్రతిపాధనలు సిద్ధం చేశారు. వృత్తి విద్య కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. అదే సమయంలో అద్యాపకులకు కావాల్సిన శిక్షణ కార్యక్రమాలను కూడా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్యాకల్టీని నియమిం చుకోవడం, నిధులు కేటాయించడం, మౌళిక సదుపాయాలు కల్పించడం తో పాటు ప్రపంచ స్థాయి వ్యవసాయ విద్యను భారతదేశ విద్యార్థులకు అందజేయడానికి కావాల్సిన అన్ని అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ ఆర్థిక పరిశోధన కేంద్రం అధ్యక్షులు న్యాయవాది ప్రమోద్ చౌదరి, దినేష్ కులకర్ణి, డాక్టర్ ఎస్ కె దూబే, నార్మ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్, ఐసీఏఆర్ ఏడీజీ డాక్టర్ ఎస్. కె శర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# రాజీవ్ యువ వికాసం అమలు క్షేత్రస్థాయిలో జరగాలి







వీడియో కాన్ఫరెన్స్లో సూచనలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.. వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క.. సమీక్షలో కలెక్టర్, అదన కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

గద్వాల జిల్లా ప్రతినిధి, మే28 (ప్రభాత ఉదయం)రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి మార్గాలు చూపుతామని



అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో కలెక్టర్లు రెగ్యులర్ గా పర్యవేక్షణ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధిలో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు. మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు పూర్తి అవగాహన కల్పించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని, ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్లు తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మాట్లాడుతూ... 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ యువ వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు యూనిట్ వారీగా గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఈ. డి. ఎస్. సి. కార్పొరేషన్ రమేష్ బాబు, ఎల్ డి ఎం శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




ప్రతి మహిళ తన ఆరోగ్య సంరక్షణ కోసం అవగాహన పెంపొందించుకోవాలి : స్త్రీ ,శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి డి.సునంద

# రుతు క్రమం, పరిశుభ్రతపై అవగాహన

గద్వాల జిల్లా ప్రతినిధి, మే28(ప్రభాత ఉదయం)ప్రతి మహిళ తన ఆరోగ్య సంరక్షణ కోసం అవగాహన పెంచుకోవడంతో పాటు హక్కుగా భావించాలని జిల్లా స్త్రీ ,శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి డి.సునంద అన్నారు. బుధవారం కేటిదొడ్డి మండలం పాతపాలెం గ్రామంలో జిల్లా మహిళాభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రుతు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా రుతుక్రమం, పరిశుభ్రత పై కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుతుక్రమ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రుతు చక్రం ప్రతినెల జరగడం సహజమని దానిపై అపోహాలు పెట్టుకోవద్దని అన్నారు. మహిళలు ధృఢంగా ఆరోగ్యంగా ఉండడానికి పోషకాహారం తీసుకోవాలన్నారు. యుక్త వయసు ఉన్న కళాశాల, పాఠశాలలకు వెళ్లే బాలికలు నాప్కిన్ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఐరన్ మాత్రలను కూడా వాడాలన్నారు. శారీరక వ్యాయామంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత అవసరమన్నారు. అనంతరం శానిటరీ ప్యాడ్స్ మరియు నాప్కిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ నరసింహ,మెడికల్ ఆఫీసర్ సామ్రిన్ , చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ జయన్న, సూపర్వైజర్ నవీన్, ఎఎన్ఎం ఊర్మిళ దేవి, ఎంవీఎఫ్ టీం లీడర్ కిరణ్ కుమార్, సభ్యులు, పంచాయతి సెక్రటరీ, ప్రిన్స్ ఎన్ జీఓ సభ్యులు లత,అంగన్వాడీ టీచర్స్ మరియు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

## గద్వాల ఏడీఏ సంగీత లక్ష్మీ



గద్వాల జిల్లా ప్రతినిధి, మే28(ప్రభాత ఉదయం)రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను విక్రయించాలని గద్వాల ఏడీఏ సంగీత లక్ష్మీ అన్నారు. బుధవారం కేటిదొడ్డి మండలం నందిన్నె గ్రామంలోని మన గ్రోమార్ సెంటర్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె స్టాక్ రికార్డులను, ధరల పట్టికను, సేల్స్ రికార్డులను, నిల్వ రికార్డులను పరిశీలించి, దుకాణాల్లో నిల్వ ఉన్న స్టాక్ను సరిచూశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ విత్తనాలు, ఎరువుల అమ్మకంపై రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, నాసిరకమైన విత్తనాలు అమ్మితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఆమె వెంట ఏఓ సాజిద్ రెహ్మాన్, షాపు నిర్వాహకులు ఉన్నారు.

# గురుకుల విద్యార్థులకు అవార్డులు ప్రధానం చేసే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ మే 28, (ప్రభాత ఉదయం బ్యూరో)బీహైదరాబాద్ బంజారాహిల్స్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఐఐటీ, ఎన్ఐటి, నీట్, ఎస్ఎస్సి, ఐపీఈ, స్పోర్ట్స్ లో ఉత్తమ మార్కుల సాధించిన గురుకుల విద్యార్థులకు అవార్డులు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ శ్రీమతి కడియం కావ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఎమ్మెల్యేలతో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే నాగరాజు సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి ఉత్తమ మార్కులు సాధించిన గురుకుల విద్యార్థులకు లాప్టాప్స్, మరియు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులను, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు అధికారులు విద్యార్థి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో రాష్ట్రంలో 55 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు కు సీఎం రేవంత్ రెడ్డి కృషి

## ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### గురుకుల అవార్డుల ప్రధాన ఉత్సవం కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



వరంగల్ మే 28, (ప్రభాత ఉదయం బ్యూరో) హైదరాబాద్ సోషల్ వెల్ఫేర్ గురుకులాల విద్యార్థులకు అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చీకట్లు కమ్ముకున్న పేద బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేది చదువు ఒకటే అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. అంబేద్కర్ అందించిన గొప్ప వరం రాజ్యాంగం అన్నారు. అంబేద్కర్ చెప్పిన పే బ్యాక్ టూ సొసైటీ ని ప్రతి ఒక్క విద్యార్థి పాటించాలన్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రతి ఒక్కరు తిరిగి సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం కృషి చేయాలి అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలోని విద్యా వ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా విద్యార్థులు నిలవాలని అన్నారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో రాష్ట్రంలో 55 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను 11 వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. టాలెంట్ ఎవరి సొత్తు కాదని కష్ట పడి చదివితే ప్రతి ఒక్కరికి విజయం సాధ్యమవుతుంది అన్నారు. మట్టిలో మాణిక్యాల్లా చదువుల్లో అత్యంత ప్రతిభ కనబరుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. టార్గెట్ యాక్షన్ ప్లాన్ తోనే గమ్యానికి చేరుకోవాలని అన్నారు. దళిత బహుజన మేధావులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి జీవితంలో ముందుకు వెళ్లాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ఉన్న అతిపెద్ద మహమ్మారి డ్రగ్స్ అన్నారు. ప్రస్తుత కాలంలో మాదకద్రవ్యాలు పాఠశాలల్లోకి ప్రవేశించాయని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మీ చుట్టూ ఉన్నవారు మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే వారిని అందులో నుంచి బయటపడే విధంగా విద్యార్థులు మీ వంతు సహాయం అందించాలన్నారు. భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు కష్టపడి చదవాలని తల్లిదండ్రులకు, రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని అన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలను మరమ్మతులు చేయించిన ఎమ్మెల్యే నాగరాజు



వరంగల్ మే 28, (ప్రభాత ఉదయం బ్యూరో)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు మిషన్ భగీరథ పైపులేన్ లీకేజై నీరు వృధా పోతుందని స్థానికులు డయల్ యువర్ ఎమ్మెల్యే కి ఫోన్ చేసి సమాచారం అందజేయగానే వెంటనే స్పందించారు.సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్ని గంటల వ్యవధి లోనే పైప్ లైన్ మరమ్మతులు చేయించి నీరు వృధా కాకుండా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధికారులతో చర్చించి పరిష్కారం చేశారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ విషయం స్థానికులు సమాచారం తెలియజేయగానే వెంటనే స్పందించి మరమ్మతులు చేయించిన ఎమ్మెల్యే నాగరాజు కు దేవన్నపేట కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# సిద్ధి బుద్ధి మహా గణపతికి అన్న పూజ, అలంకరణ



వరంగల్ మే 28, ( ప్రభాత ఉదయం బ్యూరో) వరంగల్ నగరంలో నీ సిద్దేశ్వరాలయంలో జేష్ఠ మాసం బుధవారం పురస్కరించుకొని సిద్ధిబుద్ధి మహా గణపతికి అన్న పూజ అలంకరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహా గణపతిని భక్తులు దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అర్చకులు అన్ని ఏర్పాటు చేశారు. బుధవారం సందర్భంగా పలు గణపతి ఆలయాలలో భక్తుల సందడి నెలకొంది.



# మడికొండ వెస్ట్ సిటీ కాలనీలో కచ్చా కాల్వ తీయించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేసిన ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ మే 28, ( ప్రభాత ఉదయం బ్యూరో) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ మడికొండ పరిధిలోని వెస్ట్ సిటీ కాలనీలో జి డబ్ల్యూ ఎం సి 20 లక్షల రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజుశంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీని సందర్శించి వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా వెస్ట్ సిటీ కాలనీ ముంపునకు గురి కాకుండా కచ్చా కాలువ తీయించి డ్రైనేజీ బయటికి వెళ్లే విధంగా చేయాలని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు వారి సిబ్బందితో కలిసి కచ్చా కాలువ తీయించి వర్షాకాలంలో ముంపునకు గురికాకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండా కృషి చేసిన ఎమ్మెల్యే నాగరాజు కు అధికారులకు మడికొండ వెస్ట్ సిటీ కాలనీ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608